**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.28-12-2018.**

# దొంగతనం కేసుల్లో ఇద్దరు నిందితులకు 3 నెలలు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **మాచవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.137/2018, యు/ఎస్ 392 ఐ.పి.సి కేసులో** నిందితులైన విజయవాడకు చెందిన శింగర్తి ఏబేలు అలియాస్ అబేలు (20) మరియు కొంచాడ నాగరాజు అలియాస్ భూమ్ (20)లు ది.28.12.2018న 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం అంగీకరించినందున ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష మరియు రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడకు చెందిన శింగర్తి ఏబేలు అలియాస్ అబేలు (20) మరియు కొంచాడ నాగరాజు అలియాస్ భూమ్ (20)లు ది.10.3.18న ఉదయం సుమారు 4.15 గంటలకు ఏలురురోడ్డు, మారుతీనగర్, రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్ వద్ద వరదా వీరన్న నాయుడు (38) అనే వ్యక్తి ఉదయం వాకింగ్ చేస్తుండగా పైన పేర్కొన్న ఇద్దరు ముద్దాయిలు రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్ వద్ద ఫిర్యాదును ఆపి, అతన్ని కొట్టి అతని చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని బలవంతంగా లాక్కుని పారిపోవడం జరిగింది. జరిగిన సంఘటనకు సంబంధించి బాధితుడు వరదా వీరన్న నాయుడు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ది.10.3.18న ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా దొంగతనానికి పాది. నేరాలకు సంబంధించి బాధితులు పామర్తి రామకృష్ణ, వెంపటి అరుణ్‌కుమార్ మరియు యలమంచిలి ప్రసాదరావులు పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా దొంగతనాలకు పాల్పడిన పై ఇద్దరు వ్యక్తులను గుర్తించి వీరిని సీసీఎస్ పోలీసులు ది.7.4.18న ఎస్ఐ ఎస్.ఫ్రాన్సిస్ గారు అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుల్లో నిందితులైన శింగర్తి ఏబేలు అలియాస్ అబేలు (20) మరియు కొంచాడ నాగరాజు అలియాస్ భూమ్ (20)లు ది.28.12.2018న నేరం అంగీకరించినందున 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.బాలకోటేశ్వరరావు గారు ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష మరియు రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --